క్లుప్తంగా

చట్టాలపై అవగాహన తప్పనిసరి

సంగారెడ్డి టౌన్: విద్యార్థులకు చట్టాలపై అవగాహన తప్పనిసరి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హన్మంత్‌రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని మానసిక దివ్యాంగుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మానసికంగా ఉన్న పిల్లలు బాధపడొద్దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ బాధ్యతల అప్పగింత

నారాయణఖేడ్: ఖేడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని తహశీల్దార్లు, ఎంపీడీవోలతో ఆర్డీఓ వెంకటేశ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన వివిధ పనులు, వాటిని నిర్వర్తించే బాధ్యతలను వారికి అప్పగించారు. అదేవిధంగా ఆయా పనులకు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా పనులు చేయడానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు.

శనీశ్వర ఆలయం ముస్తాబు

నారాయణఖేడ్: ఖేడ్ మండల పరిధిలోని పంచగామ శివార్లలో వెలసిన శనీశ్వర ఆలయంలో ఈ నెల 14న నిర్వహించనున్న శని అమావాస్యను పురస్కరించుకొని దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం అమావాస్య వస్తుండడానికి తోడు మహాలయ అమావాస్య రోజున శనివారం అమావాస్య రావడం చాలా అరుదు. సాధారణంగా శని అమావాస్య అరుదుగా వస్తుందని, ప్రస్తుతం దసరా పర్వదినానికి ముందు శనివారం అమావాస్య రావడంతో ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో వచ్చే అవకాశాలు ఉండడంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు ఆలయ వ్యవస్థాపకులు కాశీనాథ్‌బాబా ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ నెల 14న ఉదయం 6నుంచి ఆలయంలో తైలాభిషేకాలు, సాయంత్రం 4గంటలకు పూర్ణాహుతి, హోమం, తదితర పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని, వారి సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లతో పాటు భోజన వసతిని కూడా కల్పిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు కాశీనాథ్‌బాబా తెలిపారు.

సస్పెన్షన్ ఎత్తివేత

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని బీజేపీ నేతలు ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావుపై గతంలో బీజేపీ నాయకత్వం పలు ఆరోపణలు చేస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కాగా మంగళవారం ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావులపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావులు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు కట్టుబడి తాము విధులు నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. తాము ఇచ్చిన వివరణకు పార్టీ నాయకత్వం సంతృప్తి వ్యక్తం చేసి తిరిగి పార్టీలోకి తీసుకోవటం సంతోషంగా ఉందన్నారు.

మురుగునీరు తొలగించాలి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ ముఖద్వారం వద్ద రోడ్డుపై నిలిచిన డ్రైనేజీ నీరు తొలగించాలని తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ డిమాండ్ చేశారు. మురుగునీటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నల్లగండ్ల నుంచి తెల్లాపూర్ వచ్చే మార్గంలోని తెల్లాపూర్ ముఖద్వారం వద్ద డ్రైనేజీనీరు చేరి నెల రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే నరసింహా, సుధాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కృష్ణ, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, మధు, రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.



జిన్నారంలోని రామాలయానికి సంబంధించిన ఖాళీ స్థలంలో చికెన్ షాపుల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలను ఇష్టానుసారంగా పారబోస్తున్నారు. దీంతో పరిసరాలు వెదజల్లుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చికెన్ వ్యర్థాలను పారబోస్తున్నా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవటంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వ్యర్థాలను పారబోసినవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- జిన్నారం(పటాన్‌చెరు)

సంక్షిప్త వార్తలు

◆ చర్యలు తీసుకోవాలని వినతి

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని ఉసిరికపల్లి గ్రామంలో ఇటీవల అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా ప్రజా సంఘాల నాయకులతో కలిసి జోగిపేట సీఐ నాగరాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సామాజిక సంఘాల జిల్లా అధ్యక్షుడు అందోల్ మల్లేశం, దాసరి దుర్గయ్య, చెట్టయ్య, భానుతేజ, సురేష్, బాల్‌రాజ్, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

◆ జోగిపేట ఎస్‌ఐగా అరుణ్‌కుమార్

వట్‌పల్లి(అందోల్): జోగిపేట ఎస్‌ఐగా అరుణ్‌కుమార్‌ను నియమిస్తూ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జోగిపేట ఎస్‌ఐగా పనిచేస్తున్న గైబప్పా అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అందోలు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు.

◆ దసరాను ప్రశాంతంగా జరుపుకోవాలి

పటాన్‌చెరు: దసరా పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. దసరా పండుగ నిర్వహణపై పట్టణంలోని కోదండ సీతారామస్వామి ఆలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్దుల బతుకమ్మను ఈ నెల 22న సాకి చెరువుకట్టపై, 23వ తేదీ జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట ధ్వజారోహణ, జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో జమ్మి చెట్టుకు పూజలు, సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో రావణాసురుడి దహన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సపానాదేవ్ పట్టణ ప్రముఖులు, పురోహితులు పాల్గొన్నారు.

◆ అప్రమత్తంగా ఉండండి

న్యాల్‌కల్(జహీరాబాద్): ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందునా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి సూచించారు. ఎంపీపీ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఫ్లెక్సీలు, గోడలపై రాసిన రాతలు, హోర్డింగ్‌లను తొలగించాలని సూచించారు. ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

◆ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా ప్రకాశ్

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన ప్రకాష్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పెంటయ్య, యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్, యువ నాయకులు రాజ్‌కుమార్, అశ్విన్ పాటిల్, రఘు, కృష్ణ, ఫక్రుద్దీన్, ఇస్రాహుల్, దత్తు పాల్గొన్నారు.

◆ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

రాయికోడ్(అందోల్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ బ్లాక్, మండల, యూత్ అధ్యక్షుడు గొల్ల అంజయ్య, నర్సింహులు, అవుసలి ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రాయికోడ్, సింగితం గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కేధారినాథ్ పాటిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ వాల్‌పోస్టర్ల తొలగింపు

మునిపల్లి(అందోల్): ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల వాల్‌పోస్టర్లు, బ్యానర్లను ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మంగళవారం తొలగించారు. మండల పరిధిలోని తాటిపల్లి, పెద్దలోడి, కంకోల్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో ఎన్నికల నిబంధనలను పాటించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

◆ ఎన్నికల నియమావళిని పాటించాలి

నారాయణఖేడ్: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందునా నియోకవర్గంలోని మండల కేంద్రాలు, ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించాలని కోరుతూ ఆర్డీఓ వెంకటేష్‌కు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్, రైబస అధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, యువ నాయకులు రోషన్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, నజీబ్, ప్రభాకర్, కొమ్ము శేఖర్, రాములు పాల్గొన్నారు.

◆ ఖేడ్‌లో 'మేరీ మట్టీ, మేరా దేశ్'

నారాయణఖేడ్: ఖేడ్‌లోని రాజీవ్‌చౌక్‌లో మేరా మట్టీ- మేరా దేశ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ మాతృభూమిని కాపాడుకునేందుకు లక్షలాది మంది త్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను గుర్తుంచుకునేలా కేంద్ర ప్రభుత్వం స్మృతిస్థల్‌ను నిర్మిస్తోందని తెలిపారు. అందుకు దేశవ్యాప్తంగా గ్రామాల నుంచి మట్టిని సేకరించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఖేడ్ నియోజకవర్గంలో సేకరించిన మట్టిని పంపిస్తున్నామని తెలిపారు. పార్టీ ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, సీనియర్ నాయకులు సాయిరాం, మారుతిరెడ్డి, సుధాకర్, కాశీనాథ్, రాజుగౌడ్, సతీష్, పట్నం మాణిక్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

చట్టాలపై అవగాహన తప్పనిసరి



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హన్మంత్‌రావు

సంగారెడ్డి టౌన్: విద్యార్థులకు చట్టాలపై అవగాహన తప్పనిసరి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హన్మంత్‌రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని మానసిక దివ్యాంగుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మానసికంగా ఉన్న పిల్లలు బాధపడొద్దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ బాధ్యతల అప్పగింత

నారాయణఖేడ్: ఖేడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని తహశీల్దార్లు, ఎంపీడీవోలతో ఆర్డీఓ వెంకటేశ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన వివిధ పనులు, వాటిని నిర్వర్తించే బాధ్యతలను వారికి అప్పగించారు. అదేవిధంగా ఆయా పనులకు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా పనులు చేయడానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు.

శనీశ్వర ఆలయం ముస్తాబు

నారాయణఖేడ్: ఖేడ్ మండల పరిధిలోని పంచగామ శివార్లలో వెలసిన శనీశ్వర ఆలయంలో ఈ నెల 14న నిర్వహించనున్న శని అమావాస్యను పురస్కరించుకొని దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం అమావాస్య వస్తుండడానికి తోడు మహాలయ అమావాస్య రోజున శనివారం అమావాస్య రావడం చాలా అరుదు. సాధారణంగా శని అమావాస్య అరుదుగా వస్తుందని, ప్రస్తుతం దసరా పర్వదినానికి ముందు శనివారం అమావాస్య రావడంతో ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో వచ్చే అవకాశాలు ఉండడంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు ఆలయ వ్యవస్థాపకులు కాశీనాథ్‌బాబా ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ నెల 14న ఉదయం 6నుంచి ఆలయంలో తైలాభిషేకాలు, సాయంత్రం 4గంటలకు పూర్ణాహుతి, హోమం, తదితర పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని, వారి సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లతో పాటు భోజన వసతిని కూడా కల్పిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు కాశీనాథ్‌బాబా తెలిపారు.

సస్పెన్షన్ ఎత్తివేత

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని బీజేపీ నేతలు ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావుపై గతంలో బీజేపీ నాయకత్వం పలు ఆరోపణలు చేస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కాగా మంగళవారం ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావులపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావులు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు కట్టుబడి తాము విధులు నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. తాము ఇచ్చిన వివరణకు పార్టీ నాయకత్వం సంతృప్తి వ్యక్తం చేసి తిరిగి పార్టీలోకి తీసుకోవటం సంతోషంగా ఉందన్నారు.

మురుగునీరు తొలగించాలి



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ ముఖద్వారం వద్ద రోడ్డుపై నిలిచిన డ్రైనేజీ నీరు తొలగించాలని తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ డిమాండ్ చేశారు. మురుగునీటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నల్లగండ్ల నుంచి తెల్లాపూర్ వచ్చే మార్గంలోని తెల్లాపూర్ ముఖద్వారం వద్ద డ్రైనేజీనీరు చేరి నెల రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే నరసింహ, సుధాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కృష్ణ, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, మధు, రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.



పారబోసిన చికెన్ వ్యర్థాలు

చికెన్ వ్యర్థాల పారబోత

జిన్నారంలోని రామాలయానికి సంబంధించిన ఖాళీ స్థలంలో చికెన్ షాపుల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలను ఇష్టానుసారంగా పారబోస్తున్నారు. దీంతో పరిసరాలు వెదజల్లుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చికెన్ వ్యర్థాలను పారబోస్తున్నా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవటంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వ్యర్థాలను పారబోసినవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– జిన్నారం(పటాన్‌చెరు)

చెరువులను రక్షించండి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): చెరువుల్లోకి డ్రైనేజీ, మురుగునీరు చేరకుండా చెరువులను పరిరక్షించాలని తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, నాయకులు వడ్డే నరసింహ డిమాండ్ చేశారు. తెల్లాపూర్‌లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బహుళ అంతస్తుల భవనాలకు చెందిన డ్రైనేజీ నీటిని మేళ్ల చెరువులోకి పైప్ లైన్ ద్వారా వదులుతున్నారన్నారు. దీంతో చెరువు కాలుష్యమయంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెరువులను పరిరక్షించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, తెల్లాపూర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొల్లూరి శ్రీను, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాజిద్, సాయినాథ్ పాల్గొన్నారు.



కంకర తేలిన పైప్‌లైన్ రోడ్డు

తప్పని తిప్పలు

మండల పరిధిలోని పైప్‌లైన్ రోడ్డుపై కంకర తేలి గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. 35ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ రహదారిపై కోతలాపూర్, మక్తాల్లూర్, కలివేముల, చెర్లగూడెం, జుల్‌కల్, ఎద్దుమైలారం తదితర గ్రామాల వాసులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

– కంది(సంగారెడ్డి)

స్వయంకృషితో ఎదగాలి



మాట్లాడుతున్న సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. హత్నూర మండలం దౌల్తాబాద్ సమీపంలోని బీఎస్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ఉమెన్ హైదరాబాద్ ఆవేర్నేస్ ప్రోగ్రామ్స్ ఫర్ అడలోసెంట్ గర్ల్ అండ్ ఎంపవర్మెంట్ హెల్త్ టైలరింగ్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు, కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొన్యాల వెంకటేశం, నాయకులు నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, ఆశయ్య, వెంకటరెడ్డి, శ్రీకాంత్, శివశంకర్‌రావు, వీరేందర్, మహిపాల్ రెడ్డి, అజిత్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

నారాయణఖేడ్: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నారాయణఖేడ్ ప్రాంతంలో పోలీసులు వాహనాల తనిఖీలను మంగళవారం ముమ్మరం చేశారు. ఖేడ్ మండలంలోని వెంకటాపూర్ చౌరస్తాలో ఖేడ్ ఎస్ఐ-2 శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. రూ.50 వేలకన్నా అధికంగా నగదును తీసుకెళ్తుంటే సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలని, సరియైన పత్రాలు లేనిపక్షంలో నగదును సీజ్‌చేసి ఆదాయ పన్నుశాఖ అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

రూ.4,40 లక్షల నగదు సీజ్

పటాన్‌చెరు టౌన్: అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో పటాన్‌చెరు మండలం ముత్తంగి ఓఆర్ఆర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు మంగళవారం సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సదాశివపేటకు చెందిన రషీద్ వద్ద 2.40 లక్షలు, సంగారెడ్డికి చెందిన ఇలియాస్ వద్ద ఉన్న రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు సీఐ లాలూనాయక్, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 5వ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు.

ఇక్రిశాట్ సమీపంలో...

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని ఇక్రిశాట్ సమీపంలో జాతీయ రహదారిపై సైబరాబాద్ పోలీసులు బార్డర్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. పటాన్‌చెరు నుంచి రామచంద్రాపురం వైపు వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మియాపూర్ ఏసీపీ నరసింహారావు మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణం సమయంలో తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలు, లైసెన్స్, ఆధార్ కార్డు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో అధికారులకు సహకరించాలని కోరారు. ఎవరైనా మద్యం, క్రీడాసామగ్రిని, ఇతర వస్తువులను తరలిస్తుంటే వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ఎదుట బారులు

పటాన్‌చెరు టౌన్: డివిజన్ పరిధిలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ వద్ద ప్రజలు మంగళవారం బారులు తీరారు. రేషన్ షాపుల్లో ఈకేవైసీ నమోదు నేపథ్యంలో ఆధార్ వేలి ముద్రలు, ఫోన్ నెంబర్ అప్‌డేట్ చేయించుకునేందుకు తరలివస్తున్నారు. దీంతో జనాలు భారీగా రావడంతో నిర్వాహకులు రోజుకు 50 చొప్పున టోకెన్‌లు జారీ చేస్తూ మిగతా వారికి టోకెన్‌లు జారీ చేసి తేదీలు ఇస్తున్నట్లు వివరించారు. టోకెన్ల కోసం ఉదయం 6 గంటలకే సెంటర్ వద్దకు ప్రజలు వచ్చి క్యూలైన్‌లో నిల్చుంటున్నారు.



క్యూలైన్‌లో నిల్చున్న జనం

పైప్‌లైన్ లీకేజీతో నీరు వృథా

నారాయణఖేడ్: మండల పరిధిలోని నర్సాపూర్ డీఎన్‌టీతండా సమీపంలో 161బీ జాతీయ రహదారి పక్కన ఉన్న మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ లీకవడంతో రెండు రోజులుగా తాగునీరంతా వృథా అవుతోంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



వృథాగా వెళ్తున్న తాగునీరు

పారిశ్రామికవాడల్లో రోడ్లు అధ్వానం



గడ్డపోతారంలో రోడ్డు దుస్థితి



బొల్లారం పారిశ్రామికవాడలో గుంతలమయంగా రోడ్డు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు, సిబ్బంది
- పట్టించుకోని అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలు
- మరమ్మతులు చేపట్టాలని కార్మికుల విన్నపం

జిన్నారం(పటాన్‌చెరు): పారిశ్రామికవాడల్లోని రోడ్లు అధ్వాన్నంగా మారాయి. దీంతో పరిశ్రమల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లు మరమ్మతులు చేపట్టాలని అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకొనేనాథుడు కరువయ్యాడని కార్మికులు వాపోతున్నారు. జిన్నారం మండలంలోని బొల్లారం, గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామికవాడల్లో దాదాపు 80 వరకు వివిధ పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో 30వేల మందికి పైగా కార్మికులు, 10వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. పారిశ్రామికవాడల్లోని రోడ్లు అధ్వాన్నంగా మారి ఎక్కడపడితే అక్కడ గుంతలు ఉండటంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. బైక్‌లు, కార్లు చెడిపోతున్నాయి. రోడ్లను బాగు చేసేందుకు పరిశ్రమల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించటంలేదు. ఫలితంగా కార్మికులకు భారంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కార్మికులు, ఉద్యోగులు కోరుతున్నారు. లేనిపక్షంలో తాము పరిశ్రమల్లో పనులు చేయటం మానుకోవాల్సి వస్తుందని కార్మికులు వాపోతున్నారు.

నిధులు కేటాయిస్తున్నాం



పారిశ్రామికవాడల్లో రోడ్లకు మరమ్మతులు చేపట్టేందుకు నిధులు కేటాయిస్తున్నాం. ప్రస్తుతం కొన్ని రోడ్లకు సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం.

– సంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్, బొల్లారం

బకాయిల చెల్లింపు ఇంకెప్పుడు?

టీజేఎస్ ఇన్‌చార్జి ఆశప్ప



అధికారులతో మాట్లాడుతున్న ఆశప్ప

జహీరాబాద్ టౌన్: రైతులకు రావాల్సిన చెరకు బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని టీజేఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి, రైతు నాయకుడు మొగుడంపల్లి ఆశప్ప డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు, రైతులతో కలిసి మంగళవారం ట్రిడెంట్ చక్కెర కర్మాగారం వెళ్లి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గతేడాది కర్మాగారానికి సరఫరా చేసిన చెరకు పంటకు సంబంధించి నేటికీ పూర్తి బిల్లులు చెల్లించలేదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని ధ్వజమెత్తారు. సెప్టెంబర్ 20 లోపు పూర్తి బిల్లులు చెల్లిస్తామని యాజమాన్యం హామీనిచ్చిందని, గడువు దాటినా బిల్లులు ఇవ్వడంలేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.

‘అభివృద్ధిని చూసే చేరికలు’

నారాయణఖేడ్: అభివృద్ధిని చూసే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నాగల్‌గిద్ద మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ధన్‌రాజు, సాయిలు, నాగరాజు, దూలప్ప, జైపాల్, పండరి, సంగప్ప, మొగుల్‌గొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వైస్ ఎంపీపీ పండరి యాదవ్, సర్పంచ్ పండరి పాల్గొన్నారు.



పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు తరగతులు బోధించుటకు అతిథి అధ్యాపక పోస్టులకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొటాని-రెండు, కామర్స్-3, కంప్యూటర్ సైన్స్-3, ఆంగ్లం-2, గణితం-1, పొలిటికల్ సైన్స్-2, తెలుగు-2, సబ్జెక్టుల వారీగా ఖాళీలు ఉన్నాయన్నారు. అభ్యర్థులకు బోధన అనుభవం కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తారా కళాశాలలో ఈ నెల 13న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. మిగతా వివరాలకు 8686030005కు సంప్రదించాలన్నారు.

పటాన్‌చెరు టౌన్‌లో

పటాన్‌చెరు టౌన్: అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మంగళవారం ప్రకటనతో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ సబ్జెక్టులో (01) గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నామన్నారు. గెస్ట్ ఫ్యాకల్టీకి అప్లై చేసుకునేవారు అభ్యర్థులు, పీజీ కామర్స్(పోస్ట్ గ్రాడ్యుయేషన్)లో 55శాతం మార్కులు పొంది ఉండాలని, నెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఈ నెల 12న సాయంత్రం నాలుగు గంటలలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్‌చెరులో దరఖాస్తు చేసుకొని 13న ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఇంటర్వ్యూ (మౌఖిక పరీక్ష)కు హాజరుకావాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

◆ చర్యలు తీసుకోవాలని వినతి

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని ఉసిరికపల్లి గ్రామంలో ఇటీవల అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా ప్రజా సంఘాల నాయకులతో కలిసి జోగిపేట సీఐ నాగరాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సామాజిక సంఘాల జిల్లా అధ్యక్షుడు అందోల్ మల్లేశం, దాసరి దుర్గయ్య, చెట్టయ్య, భానుతేజ, సురేష్, బాల్‌రాజ్, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

◆ జోగిపేట ఎస్ఐగా అరుణ్‌కుమార్

వట్‌పల్లి(అందోల్): జోగిపేట ఎస్ఐగా అరుణ్‌కుమార్‌ను నియమిస్తూ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జోగిపేట ఎస్ఐగా పనిచేస్తున్న గైబప్పా అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అందోలు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు.

◆ దసరాను ప్రశాంతంగా జరుపుకోవాలి

పటాన్‌చెరు: దసరా పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. దసరా పండుగ నిర్వహణపై పట్టణంలోని కోదండ సీతారామస్వామి ఆలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్దుల బతుకమ్మను ఈ నెల 22న సాకి చెరువుకట్టపై, 23వ తేదీ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ధ్వజారోహణ, జీహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో జమ్మి చెట్టుకు పూజలు, సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో రావణాసురుడి దహన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సపానాదేవ్ పట్టణ ప్రముఖులు, పురోహితులు పాల్గొన్నారు.

◆ అప్రమత్తంగా ఉండండి



న్యాల్‌కల్(జహీరాబాద్): ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందునా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి సూచించారు. ఎంపీపీ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఫ్లెక్సీలు, గోడలపై రాసిన రాతలు, హోర్డింగ్‌లను తొలగించాలని సూచించారు. ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

◆ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా ప్రకాశ్

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన ప్రకాష్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పెంటయ్య, యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్, యువ నాయకులు రాజ్‌కుమార్, అశ్విన్ పాటిల్, రఘు, కృష్ణ, ఫక్రుద్దీన్, ఇస్రాహుల్, దత్తు పాల్గొన్నారు.

◆ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



రాయికోడ్(అందోల్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ బ్లాక్, మండల, యూత్ అధ్యక్షుడు గొల్ల అంజయ్య, నర్సింహులు, అవుసలి ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రాయికోడ్, సింగితం గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కేధారినాథ్ పాటిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ వాల్‌పోస్టర్ల తొలగింపు

మునిపల్లి(అందోల్): ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల వాల్‌పోస్టర్లు, బ్యానర్లను ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మంగళవారం తొలగించారు. మండల పరిధిలోని తాటిపల్లి, పెద్దలోడి, కంకోల్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో ఎన్నికల నిబంధనలను పాటించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

◆ ఎన్నికల నియమావళిని పాటించాలి

నారాయణఖేడ్: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందునా నియోజకవర్గంలోని మండల కేంద్రాలు, ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించాలని కోరుతూ ఆర్డీఓ వెంకటేష్‌కు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్, రైబస అధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, యువ నాయకులు రోషన్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, నజీబ్, ప్రభాకర్, కొమ్ము శేఖర్, రాములు పాల్గొన్నారు.

◆ ఖేడ్‌లో ‘మేరీ మట్టీ, మేరా దేశ్’



నారాయణఖేడ్: ఖేడ్‌లోని రాజీవ్‌చౌక్‌లో మేరా మట్టీ- మేరా దేశ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ మాతృభూమిని కాపాడుకునేందుకు లక్షలాది మంది త్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను గుర్తుంచుకునేలా కేంద్ర ప్రభుత్వం స్మృతిస్థల్‌ను నిర్మిస్తోందని తెలిపారు. అందుకు దేశవ్యాప్తంగా గ్రామాల నుంచి మట్టిని సేకరించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఖేడ్ నియోజకవర్గంలో సేకరించిన మట్టిని పంపిస్తున్నామని తెలిపారు. పార్టీ ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, సీనియర్ నాయకులు సాయిరాం, మారుతిరెడ్డి, సుధాకర్, కాశీనాథ్, రాజుగౌడ్, సతీష్, పట్నం మాణిక్ పాల్గొన్నారు.